# "పరలోకమందున్న"

"ఆకాశము నా సింహాసనము భూమి నా పాద పీఠము" అని దేవుడు ప్రకటించాడు (యెషయా 66:1). నేడు మనకున్న నివాస స్థలము కేవలం దేవుని పాద పీఠం, మనము ఆయన ఎదుట మిడతలవలె కనబడుచున్నాం (యెషయా 40:22). ప్రకృతి సంబంధమైన, సాధారణమైన మనిషి దేవుని గూఢమైన సంగతులను ఎరుగలేడు (1 కొరింథీ. 2:10, 14); "పరలోకమందున్న మా తండ్రీ" అని ప్రభువైన యేసు అనడంలో ఉన్న భావమంతటిని మనం తెలిసికోలేం (మత్తయి 6:9). అందులో ఎక్కువగా ఉన్నది, ఉండబోయేది యింకను బయలుపరచబడలేదు (1 యోహాను 3:2).

ఏదియెలాగున్నా, దేవునిగూర్చిన కొన్ని సంగతులు దైవప్రేరేపితులైన మనుష్యుల ద్వారా మనకు బయలుపరచబడ్డాయి. దానికి ప్రతిఫలంగా, పరిశుద్ధమైన లేఖనాల ద్వారా (దేవుడు – ఊదిన), ఈ విశ్వాన్ని గూర్చి మనం ఏమియు ఎరుగనివారమై యుండనవసరం లేదు. రాబోవు లోకాన్ని గూర్చి, దేవుడు ఉండే పరలోకాన్ని గూర్చిన కొంత జ్ఞానమును, రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును మనం రుచి చూడవచ్చు (హెబ్రీ. 6:5).

## పలు విధములైన ఆకాశాలు

బైబిలు పలు విధములైన ఆకాశాలను గూర్చి మాట్లాడుతుంది కాని మానవ సాహిత్యము "ఏడు ఆకాశాలు" అనేదాన్ని ఆరంభించింది. పక్షులు ఎగిరే చోటును లేఖనాలు ఆకాశాల్లో ఒక దానిగా సూచిస్తున్నాయి: "పక్షులు భూమిపైన ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను" (ఆది. 1:20). పక్షులు ఎగిరే ఆకాశము మేఘములు గాలి గాక లెక్కకు మించిన నక్షత్రములు, సూర్యుడు, చంద్రుడు, గ్రహముల స్థానముంది. లేఖనాల్లో ఆ ఏరియా ఆకాశమని పిలువబడింది: "ఆకాశ విశాలమందు జ్యోతులు కలుగును గాక ..." (ఆది. 1:14).

పక్షులు తిరిగేది మొదటి ఆకాశమని, నక్షత్రాలుండేది రెండవ ఆకాశమని పిలవాలనే విషయం నాకు తెలియదు. ఏదియెలాగున్నా, పరదైసు అని పిలువబడే మూడవ ఆకాశాన్ని గూర్చి దేవుడు మనకు తెలుపక మానలేదు ఆ చోటికి ప్రభువైన యేసును, సిలువపై దొంగయు వెళ్లారు (లూకా 23:43), పౌలు కూడా వెళ్లాడు (2 కొరింథీ. 12:2, 4). మూడవ ఆకాశమునుండి ప్రభువైన యేసును, పౌలును భూమిమీదికి తిరిగి వచ్చారు. వారు పరదైసుకు వెళ్లినా, వారు తండ్రి నివసించే చోటుకు వెళ్లలేదు; మూడవ ఆకాశాన్ని ప్రభువు సందర్శించి వచ్చిన తరువాత, "నేను ఇంకను తండ్రియొద్దకు ఎక్కిపోలేదు" అని ప్రభువైన యేసు అన్నాడు (యోహాను 20:17).

## దేవునియొక్క పరలోకపు ఉనికి

ఖగోళ శాస్త్రవేత్తలు దేవుని సింహాసనమైయున్న పరలోకాన్ని చూడలేక (కనుగొనలేక) పోయారని నాస్తికులు బహుగా మురిసిపోతూ, అది కేవలం "కట్టుకథయే" నంటుంటారు. ప్రాణం ఎక్కడ ఉందో ఖచ్చితంగా కనుక్కోబడలేదు సరిగదా, అది నిర్వచింపబడనూ లేదు గనుక అదే తప్పుడు వాదంచే ప్రాణమున్నదని రుజువు చేయలేరు. అనంతుడగువాని నివాసం టెలెస్కోపులు కనుగొనలేక పోయినంత మాత్రాన పరలోకం యొక్క ఉనికిని సందేహించవలెనా? ఒకవేళ వాటియొక్క పరిధిలో ఉన్నా, పదార్థ సంబంధమైన టెలెస్కోపులు పదార్థ సంబంధము కాని పరలోకాన్ని దృష్టించలేవు. "దేవుడు ఆత్మ" (యోహాను 4:24); "ఆత్మకు ఎముకలు మాంసము ఉండదు" (లూకా 24:39), కాని అది "అదృశ్యమైనది" (కొలస్సీ. 1:15).

పైగా, ఖగోళ శాస్త్రజ్ఞులు కనుగొంటు పోతున్న మహా విశాలమైన యింకా విశాలమైన విశ్వాన్ని గూర్చి నాస్తికులు " –భౌతికమైన ఆకాశ మహా విశాలం దాటి ఏముందనే ముచ్చటిని అటు ప్రక్కన ఉంచి, టెలెస్కోపులు దాటిన తరువాత ఏముందో మనకు తెలియదు గనుక మనం మౌనంగా ఉందాం" అని వినయంతో చెప్పవలసినవారై యుంటారు. నాస్తికులు తమ సొంత కుయుక్తితో మోసపరచబడకుండునట్లు గర్వింపక ఉండవలసియుంటుంది. యోబువలె వారి భావనలు విరిగి పోవును గాక: "ఆలాగున వివేచనలేనివాడనైన నేను ఏమియు నెరుగక నా బుద్ధికి మించిన సంగతులను గూర్చి మాటలాడితిని ... కావున నన్ను నేను అసహ్యించుకొని, ధూళిలోను బూడిదెలోను పడి పశ్చాత్తాపపడుచున్నాను" (యోబు 42:3బి–6).

పరలోకం లేదని స్థిరపరచడంలో విశ్వమంతటిని గూర్చి సంపూర్ణ జ్ఞానమున్నదని ఊహించడం మాత్రమే గాక, మన ఉనికియొక్క పరిధిని మించి జ్ఞానమున్నదని తలంచడమే ఔతుంది. అలాటి స్థిరపరచడం సర్వజ్ఞత తనకున్నట్టు తలంచడమే ఔతుంది. పరలోకం యొక్క ఉనికి లేదని చెప్పాలంటే, ఒకనికి సమస్తం ఎరుకైయుండాలి, ఎందుకంటే మనిషి ఎరుగనిది కనీసం ఒక్కటంటే ఒక్కటే ఉన్నట్టయితే, ఆ ఒక్కటే పరలోకం ఉందనేది కావచ్చు. పైగా, పరలోకం యొక్క వాస్తవికతను ఒకడు కాదనాలంటే, అతడు ప్రతిచోటను ఉన్నవాడైయుండాలి, ఎందుకంటే మనిషి పోని స్థలం ఏదైనా ఉండియుంటే, అక్కడే పరలోకం ఉండియుండవచ్చు. నాస్తికులవంటి మొండి వైఖరికి బదులు ఆహ్లాదకరమైనదియు, న్యాయ సమ్మతమైనదియునైన దావీదు యొక్క తత్వం యిలా ఉంది:

> యెహోవా, నా హృదయము అహంకారము గలది కాదు, నా కన్నులు మీదు చూచునవి కావు; నాకు అందనివాటియందైనను గొప్పవాటియందైనను నేను అభ్యాసము చేసికొనుట లేదు. నేను నా ప్రాణమును నిమ్మళపరచుకొనియున్నాను, సముదాయించుకొని యున్నాను, చనుపాలు విడిచిన పిల్ల తన తల్లియొద్దనున్నట్లు చనుపాలు విడిచిన పిల్లయున్నట్లు నా ప్రాణము నా యొద్ద నున్నది (కీర్తన. 131:1, 2).

యేసు ప్రభువు పరలోకమునకు "ఎక్కి" పోయెను (అపొ. 1:9) అంటే, పండ్రెండు

గంటల తరువాత (భూ భ్రమణంవలన) పరలోకం "క్రిందికి" ఉంటుందని అవిశ్వాసులు అంటారు. ఈలాగున వారు ప్రభువైన యేసును, బైబిలును చూచి నవ్వుతారు. పరలోకమనేది విశ్వం యొక్క నలు మూలలలో ఒక్కసారే ఉండనవకాశం ఉండగా, ఒక వేళ దేవుని నివాస స్థలమే భౌతికమైనదై ఉన్నట్టయితే, మన నివాసాన్ని అది పూర్ణంగా ఆవరించినదైయుండవచ్చు. గొప్ప బోధకుని పాదముల యొద్ద కూర్చుండి – సకల తరములలో వివేకియైన మనిషిగా సార్వత్రికంగా గుర్తింపబడిన ఆయన తన స్నేహితులను తన తండ్రి యింటికి తోడుకొని పోతానని వాగ్దానం చేసినప్పుడు తాను మాట్లాడింది ఎరిగియే మాట్లాడాడని విశ్వసించడం అర్థ సహితంగా ఉంటుంది.

## దేవుని పరలోకము

పరలోకం ఉంది, అక్కడ తండ్రి ఉన్నాడు, పరలోకమునుండి దిగివచ్చిన క్రీస్తు ప్రభువు తప్ప పరలోకానికి "ఎక్కిపోయిన వాడెవడును లేడు" (యోహాను 3:13), ఆయన తిరిగి వెళ్లి తండ్రి కుడిపార్శ్వమున ఆసీనుడై యున్నాడు. దేవుడు నివసించే ఆ చోటును సొలొమోను "అత్యున్నతమైన ఆకాశము" అని అన్నాడట (ఇంగ్లీషులో) (1 రాజులు 8:27). ఘనమైన లేక గంభీరమైన ఆ నివాసాన్ని చూచే భాగ్యము ప్రవక్తయైన యెషయాకు, అపొస్తలుడైన యోహానుకు దక్కింది, నీవు నేను నిరంతరం అక్కడ నివసించే అనుమతిని పొందుతాం. దృష్టికి సూర్యకాంత పద్మరాగమును పోలిన ప్రభువు అత్యున్నతమైన సింహాసనముమీద ఆసీనుడైయున్నాడు. మరకతమువలె ప్రకాశించు ధనస్సు ఆ సింహాసనము నావరించియుంది. కోట్లకొలదిమంది దూతలు ఆయనను స్తుతించు తున్నారు. సెరాపులు – కండ్లను కాళ్లను కప్పుకొనుచు, సింహాసనము నొద్ద ఎగురుచు – "సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది" అని చెప్పుతున్నారు (యెషయా 6:3; ASV).

భూమిమీద ఉండగనే, ప్రభువైన యేసు దేవుని పరలోకమందు నివసించియున్నట్టు జ్ఞాపకం చేసికొని, తిరిగి అక్కడికి వెళ్లాలనే యిచ్ఛను కనుపరచాడు: "తండ్రీ, లోకము పుట్టకమునుపు నీయొద్ద నాకు ఏ మహిమయుండెనో ఆ మహిమతో నన్ను ఇప్పుడు నీ యొద్ద మహిమపరచుము" (యోహాను 17:5).

అత్యున్నత పరలోకమనే అంతటి అతిశ్రేష్ఠమైనదియు మహిమాయుక్తమైనదియునైన స్థలం ఉన్నట్టయితే, సమస్త నరులు, దేవదూతలు అనే వారిపైన ఆధిపత్యము అక్కడ కేంద్రీకృతమై యుండాలి. అక్కడనున్నట్టియు, భూమిమీద ఉన్నట్టియు సమస్త సృష్టము యొక్క చెవి మహిమలో ఆసీనుడైన వాని మాటను ఆలకించడానికి యివ్వాలి. "యెహోవా తన పరిశుద్ధాలయములో ఉన్నాడు, ఆయన సన్నిధిని లోకమంతయు మౌనముగా ఉండునుగాక" (హబక్కూకు 2:20; ASV).

గనుక నరులు సమాజంగా కూడి – విడాకులు, సారాయి, బాప్తిస్మం, నాట్యం, లేక యింకా మిగిలిన ఏ అంశంమీదనైన ఓటు పద్ధతిలో తీర్మానం చేసే హక్కు లేనివారై యున్నారు. "మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో

లేదు ..." (యిర్మీయా 10:23బి), అంటే సన్మార్గమేదో నరుడు తీర్మానించే హక్కు లేనివాడై యున్నాడు. ఎందుకంటే అతడు పాపం చేసే నరమాత్రుడు. సమాజాలు తమ బలహీనతలను పాపాలకు అధిగమించియుండే అవకాశం లేనివైయున్నందున, ఒకడు దేవుని ఆలయములో కూర్చుండి, దేవునివలె మాట్లాడరాదు. ఏ నరుడేగాని, లేక నరుల కూటమియే గాని, మిగిలిన మనయందరికి మత సంబంధమైన తీర్మానాలు చేసే హక్కు కలిగినవాడు (లేక వారు) కాదు.

"మీకు యిష్టమైన సంఘంలో చేరండి" అని కొన్నిసార్లు సువార్తికులు తమ కాన్వర్ట్స్‌ను ప్రోత్సహించుతారు. అలా చేయాలనేది వారి కోరిక కాకపోయినా, సర్వోన్నతుడగు తండ్రిని తన సింహాసనమునుండి వాస్తవంగా వారు దించుతారు. శిష్యుల ప్రార్థనలో "పరలోకమందున్న" అనే భాగాన్ని వ్యర్థమైనదిగా వారు చేస్తారు. కాన్వర్ట్స్ ప్రవేశానికిని దేవుడు "సంఘాన్ని" ఎన్నుకోలేదా లేక ఏర్పరచుకొనలేదా? ఉద్దేశ రాహిత్యంగానే, రక్షించగల ఆయనకు పైగా పాపభరితులైన నరులను అలాటి ప్రీచర్లు హెచ్చిస్తూ ఉంటారు.

"తమకు యిష్టమైన బాప్తిస్మాన్ని" – చిలకరింపో, కుమ్మరింపో, లేక ముంపో – కోరుకోమని కాన్వర్ట్స్‌కు తెలియజేసినప్పుడు – ఒకటికంటె ఎక్కువ తప్పులు జరిగాయి. అతి ప్రాథమికమైన తప్పు బాప్తిస్మమంటే ఏమో దాన్ని అపార్థం చేసికొనడం, ఒక మనుష్యుడు "ఎలా" బాప్తిస్మం పొందినా వ్యత్యాసమేమీ లేదని తలంచడం. ఒక మనిషి మునిగేవరకు మెనోనైట్‌వలె ముందుకు వాల్చక పోయినా లేక అనేకులవలె వెనుకకు వాల్చకపోయినా, బాప్తిస్మమనే పదం తప్పుగా ప్రయోగింపబడినట్టే.

"నీటి మడుగులోనికి చాచుకున్న చెట్టు వేరువద్ద నిలుచుండి నీటి సమాధిలో పాతిపెట్టబడునట్టుగా వారి (అభ్యర్థుల) తలలను క్రిందికి వంచాడు" అని Thomas Campbell తన తొలి బాప్తిస్మాలను జరిగించిన దాన్నిగూర్చి రాబర్ట్ రిచర్డ్ సన్ తెలిపాడు. "పద్మాసనం వేసి నేను ఎందుకు కూర్చుండకూడదు?" అని యథార్థమైన ఒక కాన్వర్ట్ వారిద్దరు చిన్న కాలువలో నిలిచియుండగా N. B. Hardemanను అడిగాడట. చెరసాల నాయకుడు "వెంటనే" బాప్తిస్మం పొందినందున (అపొ. 16:33; KJV), అభ్యర్థిని నేరుగా క్రిందికి నెట్టాలని ఒక సువార్తికుడు పట్టుపట్టినట్టు గస్ నికోలస్ చెప్పాడు. దేవుడు బాప్తిస్మాన్ని ఆజ్ఞాపించాడు, అది ముంచడమే.

"నీవు కోరిన విధంగా" బాప్తిస్మం అని గోడలమీద అంటించే ప్రకటనల విషయంలో మన అక్కర ఏమంటే, నీ బాప్తిస్మం "ఎలా" అనే విషయంలో దేవునికి ఏ విధమైన ఛాయిస్ లేనట్టు అర్థమిస్తుంది. ఇంతకు సత్యమేమంటే, అంధకారంలో ఉన్న పాప మానవునికి తన మార్గాన్ని ఎలా ఏర్పరచుకోవాలో తెలియదు. బాప్తిస్మాన్ని ఆజ్ఞాపించిన ప్రభువు పాపం లేనివాడుగా జీవించి యిప్పుడు సమీపింపరాని తేజస్సులో నివసిస్తున్నాడు, "ఎలా" బాప్తిస్మం పొందాలనే విషయం నరుడు తీర్మానం చేయగల స్థితిలో లేదు.

అందువలన, "పరలోకమందున్న" అని నేను ప్రార్థించినప్పుడు, దేవుడు సంపూర్ణమైన ఆధీనంలో సమస్తాన్ని నిలుపుకున్నాడని నేనంటున్నాను. అలాటి తత్వంలో ప్రార్థించడం వలన, దేవునియొక్క అత్యున్నతమైన అధికారాన్ని జ్ఞానయుక్తమైన రాజ్యాధిపత్యాన్ని నేను అంగీకరించడం మాత్రమే గాక వాటిని నేను ఒప్పుకొంటున్నాను; దేవుడు పరలోకమం

దున్నందున నేను ఆయనను స్తుతించుతున్నాను. రాజైన యెహోషాపాతు స్తుతి చేయడాన్ని ఆలకించు:

> మా పితరుల దేవా యెహోవా, నీవు ఆకాశమందు దేవుడవై యున్నావు, అన్యజనుల రాజ్యములను ఏలువాడవు నీవే; నీవు బాహుబలము గలవాడవు, పరాక్రమముగల వాడవు, నిన్నెదిరించుటకెవరికిని బలము చాలదు (2 దినవృ. 20:6).

మర్త్యుడగువాడు తాను పలికే మాటలను జాగ్రత్తగా చూచుకోవాలని రాజైన సొలొమోను సలహా యివ్వడంలోని కారణాల్లో ఒకటేమంటే: "దేవుడు ఆకాశమందున్నాడు నీవు భూమిమీద ఉన్నావు; కావున నీ మాటలు కొద్దిగా ఉండవలెను" (ప్రసంగి 5:2).

ఆయన ఆధిపత్యాన్ని పరలోకమందును, భూమిమీదను, భూమి క్రిందను, నిన్న, నేడు, (నిరంతరం) రేపు ఉన్నట్టు స్థిరపరచడానికి తోడు, నేను ప్రార్థించేటప్పుడు సర్వోన్నతునియొక్క మరొక గుణ లక్షణం "పరలోకమందున్న" దానిని కూడా నేను ప్రకటిస్తాను. ఆయన రాత్రియనక పగలనక, అమెరికాలో లేక చైనాలో అనక; "ఆయన నరులను కన్నులారా చూచుచున్నాడు తన కనుదృష్టిచేత ఆయన వారిని పరిశీలించు చున్నాడు" (కీర్తన. 11:4). దీన్ని ఆయన ఎలా చేయగలుగుతాడో నేను గ్రహించలేను; ఇట్టి తెలివి నాకు మించినది. అది అగోచరము; అది నాకందదు (కీర్తన. 139:1–16). నేను కూర్చుండుట నేను లేచుట దేవునికి తెలియును. నాకు తలంపు పుట్టకమునుపే ఆయన నా మనస్సును గ్రహించుచున్నాడు. నా నడకను నా పడకను ఆయన పరిశీలించు చున్నాడు. దూరమునసుండియే ఆయన నా ఆలోచనలను గ్రహించుచున్నాడు. నేను పుట్టకమునుపే నా విషయమై ఆయన ప్లాను చేయగలవాడైయున్నాడు: "నేను పిండమునై యుండగా నీ కన్నులు నన్ను చూచెను; నియమింపబడిన దినములలో ఒక్కటైనను కాక మునుపే నా దినములన్నియు నీ గ్రంథములో లిఖితములాయెను" (కీర్తన. 139:16).

సమస్తాన్ని చూచే ఆయన కన్నులు పొలములో నిష్కపటియైన వానిని కయీను చంప లేచినప్పుడు చూచాయి. మంచి షీనారు పైవస్త్రము, రెండువందల తులముల వెండి, బంగారు కమ్మీని ఆకాను దొంగలించినప్పుడు ఆయన చూచాడు. మంద దృష్టిగల ప్రవక్తను మోసగించే ఉద్దేశంతో వచ్చిన స్త్రీతో, "యెరోబాము భార్య, లోపలికి రమ్ము; నీవు వేషము వేసికొని వచ్చుటయేల?" … అని పలకడానికి పరలోకమందుండి సమస్తాన్ని ఎరిగినవాడు సామర్థ్యం కలిగించాడు (1 రాజులు 14:6). దొంగిలించిన గెహజీయొక్క కథను తప్పని రుజువు చేయడానికి పరలోకమందున్న ఆయన ప్రవక్తయైన ఎలీషాకు జ్ఞానవివేకాలను ప్రసాదించాడు: "… నా మనస్సు నీతోకూడా రాలేదా? …" (2 రాజులు 5:26).

సమస్తాన్ని చూడగల కన్నునుబట్టి దుష్టులు ఆయనకు భయపడి వణకాలి, సజ్జనులు గాఢంగా ఆదరింపబడాలి. దుష్టత్వాన్ని గమనించగల ఆయన కన్నులే ప్రతి సత్క్రియను, ప్రేమతోకూడిన శ్రమను ఆయన మరువడు. బిడ్డలకు వ్యతిరేకంగా చేసే ప్రతి అపరాధాన్ని లేక అపకారాన్ని ఆయన కన్ను చూడడం మాత్రమే గాక, ఈ చిన్న వారిలో ఒకనికి చేసే

ప్రతి ఉపకారాన్ని ఆయన చూస్తాడు.

## పరలోకంనుండి దేవుని గమనింపు

పరలోకమందున్న సింహాసనంపై ఆసీనుడైనవానిచే గుర్తింపబడడానికి గాను గొప్ప పనులు చేయబూననక్కరలేదు అనే తలంపు ప్రశస్తమైనది. నీవు యివ్వలిగిందంతా ఒక గిన్నెడు చన్నీళ్లే కావచ్చు, దానిని యివ్వడానికి నీ హృదయాన్ని చూపు; నీవు నీ ఫలితాన్ని పోగొట్టుకోవు. అవసరతలో ఉన్న కుటుంబపు ద్వారంనొద్ద ఒక బస్తా (బియ్యాన్ని) పిండిని పడవేసి రావడాన్ని ఏ మానవ కన్ను చూడనవసరం లేదు, అయితే రహస్యమందు చూచు నీ తండ్రి వడ్డీతో సహా నీకు తిరిగి చెల్లిస్తాడు.

పరలోకంనుండి పంపబడిన సువార్తను నీ పొరుగువానికి చెప్పి తాను కడుగబడే రక్తముయొక్క ఊట వద్దకు నడిపించిన సమయం ఉండియుండవచ్చు. సువార్తికునినుండి గాని లేక మరి యింకెవరి యొద్దనుండిగాని దానికి (కాంప్లిమెంట్) అభినందనలు నీవు పొందకపోవచ్చు, అలాటి పరిహారం కొరకు నీవు ఆ పని చేయలేదనుకో. నీవు నీ పరిధిలో నిలిచి పాపంనుండి కలిగిన స్వాతంత్ర్యానికి (విడుదలకు) ప్రభువైన యేసును అభినందించడంలో లీనమై ఆనందిస్తూ, మహిమాయుక్తమైన శాశ్వతంగా ఉండే ఈ అనుభవాన్ని నీ పొరుగువానితో పంచుకోవాలని నీవు కోరుతున్నావ్. సాధువైన నీ పద్ధతిని, ఒప్పించడానికైన ప్రయాసను సమస్తాన్ని చూస్తున్న కన్ను చూచింది. పాపిని రక్షించడంలో పడిన నీ ప్రయత్నాన్ని నీ హృదయంలోగుండా ఆయన చూచాడు. ఆకాశమందలి జ్యోతులవలె నీవు ప్రకాశించాలని దేవుడు కోరాడు, ఎందుకు ఆయన యిలా వాగ్దానం చేశాడు. “ఆకాశమందలి జ్యోతులవలె నిరంతరము ప్రకాశించెదరు” (దానియేలు 12:3).

దేవుడు కనిపెట్టి చూస్తున్నాడనే భావన ఎంత ఆదరణకరమైనది, బలపరచేదై యుంది! మనుష్యులు నీకు ఏమి చేసినా, నిన్ను గూర్చి ఏమని చెప్పినా, కనిపెట్టి చూచే తండ్రియందలి నిష్కపటమైన భక్తితో ఒక వాగ్దానానికి నీవు క్లెయిమ్ చేయవచ్చు: “తనయెడల యథార్థ హృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది …” (2 దినవృ. 16:9).

## పరలోకము సమీపంగా ఉంది

దేవుడు ఘనుడై పరలోకమందు అత్యున్నత స్థానంలో ఆసీనుడైయున్నాడన్న వాస్తవం ఆయనను మనకు దూరం చేయదు. ఆయన అందరికి పైగా ఉన్నాడన్నది నిజం, అయితే ఆయన అందరిలో వ్యాపించి అందరిలో ఉన్నాడు (ఎఫెసీ. 4:6). ఆయన పరలోకంలో పాలించడం మాత్రమేగాక, క్రీస్తుకు సంబంధించిన వారి హృదయాలలో కూడా ఆయన వసిస్తాడు. నీవు సువార్తకు లోబడినప్పుడు పరలోకంనుండి అతిథులు వస్తారు. నీవు బాప్తిస్మం పొందినప్పుడు, దేవుడు ఆత్మను వరముగా పంపి, నీ నిత్య విమోచనమునకు గ్యారంటీని ప్రసాదిస్తాడు (అపొ. 2:38; 5:32; గలతీ. 4:6; ఎఫెసీ. 1:13, 14).

పరిశుద్ధాత్మ గాక (1 కొరింథీ. 6:19), యింకను యిద్దరు ప్రశస్తమైన విజిటర్స్ ఉన్నారు: "నా తండ్రి వానిని ప్రేమించును, మేము వాని యొద్దకువచ్చి వానియొద్ద నివాసము చేతుము" (యోహాను 14:23).

పరలోకమందున్న దేవుడు, తన ఆలయములో కూర్చుండి (కీర్తన. 11:4), అదే సమయంలో నీలో ఎలా నివసిస్తాడు అని నీవు నన్ను అడిగినట్లయితే, "నాకు తెలియదు" అని మాత్రమే నేను చెప్పగలను. అయితే ఆయన ఇలా చేస్తాడని నాకు తెలుసు. దేవుడు నమ్మదగినవాడు (2 తిమోతి 2:13), మరియు లేఖనము నిరర్థకము కానేరదు (యోహాను 10:35). క్రీస్తు పరలోకమందు తండ్రి కుడిపార్శ్వమున ఆసీనుడైయున్నాడు (1 పేతురు 3:22), అయితే, ప్రతి ప్రభువు దినాన భూమిమీదనున్న తన పరిశుద్ధులతో పాటు సహవాసంలో పాలుపొందుతాడు (మత్తయి 26:29). అదే సమయంలో ఆయన పైనుండి మహిమననుభవిస్తాడు, మరియు తన నామములో ఒక చిన్న గుడిసెలో యిద్దరు ముగ్గరు కూడితే వారి మధ్యను ఆయన ఉంటాడు (మత్తయి 18:20). అత్యధికంగా హెచ్చింపబడి అతీతుడైన తండ్రి, భక్తిగల మనుష్యులకు సమీపమైయున్న ఆయన ప్రసన్నత వివరింపబడనేరవు కాని అభయంతో కూడిన ఈ వాస్తవాలు పూర్వకాలంనుండి ఎరుకలోనున్నవై అభినందించబడుతున్నాయి. యెషయా యిలా వ్రాశాడు,

> మహా ఘనుడును మహోన్నతుడును పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెలవిచ్చుచున్నాడు – నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయముగలవారియొద్దను దీన మనస్సుగల వారియొద్దను నివసించుచున్నాను (యెషయా 57:15).

నీవు ప్రార్థిస్తున్నప్పుడు, పరలోకమందున్న నీ తండ్రికి ప్రార్థించుము.